06ATP27_06ATP27.qxd 27-11-2024 PM 10:45 Page 1



## సర్పంచ్‌పై అవినీతి, అక్రమాల పిర్యాదులపై డీపీఓ విచారణ

**- విచారణ అధికారిగా వజ్రకరూరు ఈఓఆర్‌డీను నియమించామన్న డీపీఓ నాగరాజునాయుడు - వివిధ అంశాలపై తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యుల పిర్యాదు మేరకు మొదలైన విచారణ**



పిర్యాదుదారులైన టీడీపీ వార్డు సభ్యులతో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలితపై వచ్చిన అవినీతి, అక్రమాల పిర్యాదులపై జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు బుధవారం విచారణ చేపట్టారు. పంచాయతీకు చెందిన తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, ఎం.రామాంజినేయులు, వేల్పుల వాసుదేవుడు గత జూలై 24న డీపీఓకు వివిధ అంశాలపై రాతమూలకంగా పిర్యాదు చేసిన క్రమంలో పంచాయతీ కార్యాలయం చేరుకున్న డీపీఓ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిర్యాదుదారులైన వార్డు సభ్యులతో మాట్లాడిన డీపీఓ వారి నుండి మరిన్ని వివరాలు సేకరించారు. డీపీఓ నాగరాజునాయుడు విలేఖరులతో మాట్లాడుతూ జేసీబీ బిల్లులు 27,800 రూపాయలు, రథోత్సవానికి చెందిన బిల్లు 4,23,704 రూపాయలు, హై మాస్కు లైట్ బిల్లు 3,41,650 రూపాయల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని ప్రజాధనం దుర్వినియోగం అయిందని వీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తమకు పిర్యాదు అందిందన్నారు. ఉప సర్పంచ్ జి.వన్నప్ప ప్రభుత్వ స్థలాన్ని విక్రయించి సొమ్ము చేసుకోవడంపై కూడా పిర్యాదులు ఉన్నాయని వీటన్నింటిపైన సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విచారణ అధికారిగా వజ్రకరూరు ఈఓఆర్‌డీ దామోదర్‌రెడ్డిను నియమించడం జరిగిందని డీపీఓ వివరించారు. ఈ విచారణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్ ఈఓఆర్‌డీ గౌస్‌సాహెబ్ పాల్గొన్నారు.

## ఆసక్తికరంగా కొనసాగిన జూడో జోనల్ లెవెల్ పోటీలు

**- సెంట్రల్ జోన్ పోటీలకు ప్రతిభావంతులైన క్రీడాకారుల ఎంపిక**



జూడో పోటీలు జరుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం జరిగిన రూరల్ లీగ్ అనంతపురం జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు ఆధ్యంతం ఆసక్తికరంగా జరిగాయి. ఎన్ఐఎస్ జూడో కోచ్ పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగిన పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరెస్పాండెంట్ కిరణ్, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్, అనంతపురం జూడో అసోసియేషన్ సెక్రెటరీ విఠల్, ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూడో క్రీడ శారీరక, మానసిక దృఢత్వంను పెంచుతుందన్నారు. ఆత్మరక్షణకు ముఖ్యంగా మహిళలకు ఈ క్రీడ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎన్ఐఎస్ జూడో కోచ్ పురుషోత్తం మాట్లాడుతూ జూడో పోటీల నిర్వహణకు అడిగిన వెంటనే ఎందరో దాతలతోపాటు ఆర్డీటీ స్వచ్ఛంధ సేవా సంస్థ సహాయ సహకారాలు అందించిందని కృతజ్ఞతలు తెలిపారు. పోటీల్లో 200 మంది వరకు క్రీడాకారులు పోటీ పడగా వారికి సర్టిఫికేట్లు, మెడల్స్ అందించామని, వివిధ విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు అలీమా, పోతులయ్య, అన్నపూర్ణ, జూడో కోచ్ రాజశేఖర్, షాప్ కోచ్ రమేష్, బాల కుళ్లాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో మొదటి స్థానంలో నిలిచిన అంబేద్కర్ గురుకులం విద్యార్థినులు

**- విద్యార్థినులను అభినందించిన ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన**

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లు మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థినులు ఎం.మాన్యశ్రీ, ఎం.అమృతలక్ష్మిలతో ప్రిన్సిపాల్ సిబ్బంది

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకు లంకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు ఎం.మాన్య శ్రీ, ఎం.అమృత లక్ష్మి ఫూచర్ ఆన్ రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లో మొదటి స్థానంలో నిలిచారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ఈనెల 24న జరిగిన సైన్స్‌ఫేర్‌లో విద్యార్థినులు ప్రదర్శించిన సేవ్ ఫార్మర్స్ ఫ్రం ఎలక్ట్రిక్ షాక్ అనే అంశం అందరి ప్రశంసలు అందుకొని మొదటి స్థానంలో నిలిచింది. నిర్వాహకులు విద్యార్థినులకు జ్ఞాపికతోపాటు సర్టిఫికేట్లను అందజేశారు. బుధవారం గురుకులంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు ఎన్.సునీతను గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞాన ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎం.జయమ్మ అభిందించారు.

## విద్యార్థి లక్ష్మి నివాస్‌ని అభినందించిన డీఈవో జి కిష్టప్ప..

**కొత్తచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త**



విద్యార్థి లక్ష్మీనివాస్

ఈనెల 25వ తేదీన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పొటెన్షియల్ మరియు కన్సర్న్లు అనే అంశంపైన వర్చువల్‌గా జరిగిన సెమినార్ నందు రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచిన ధర్మవరం మోడల్ స్కూల్‌కి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి లక్ష్మీ నివాస్‌ని డీఈవో జి క్రిష్టప్ప ఏడిలు నాగరాజు రామకృష్ణ డిఈఓ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు అలాగే టీచర్ శ్రావణికి శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థులను వివిధ పోటీలో పాల్గొనేటట్లు స్ఫూర్తిని నింపవలసిందిగా ఉపాధ్యాయులను జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ కోరారు.

## బాల్య వివాహాలు లేని సమాజ స్థాపన కోసం కృషి చేయాలి

**- పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్**



విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతున్న పుట్టపర్తి డిఎస్పీ విజయ్ కుమార్

**కొత్తచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త..**

లైంగిక వేధింపు లు బాల్యవివాహాలు యొక్క చట్టము లపై పిల్లలకు అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలు లేని సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు పుట్టపర్తి రూరల్ పరిధిలోని జగరాజు పల్లి మోడల్ స్కూల్ నందు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

బుధవారం బాల్ వివాహ్ ముక్త్ భారత్ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ ను కార్యక్రమంను మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధా వరలక్ష్మి ఆధ్వర్యంలో సమత స్వచ్ఛంద సంస్థ వారితో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి సెక్రటరీ వెంకటేశ్వర్లు జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు తదితరులు విచ్చేశారుజిల్లా మెజిస్ట్రేట్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ముందుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు సమత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఈ కార్యక్రమాన్ని వెబ్ లింక్ ఆన్ చేసి పిల్లలను కార్యక్రమంను ప్రారంభించారు తదుపరి కేంద్రం నుండి వచ్చిన ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయమునందు 11 గంటలకు 350 మంది బాల బాలికలతో, మహిళా సంఘాల సభ్యులతో, మహిళ సంరక్షణ కార్యదర్శులతో ప్రతిజ్ఞను చేయించారు ఈ సందర్భంగా పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ యొక్క చట్టములు లైంగిక వేధింపుల చట్టంలోని అంశాలను పిల్లలకు తెలియపరచడం జరిగింది బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను గురించి తెలియపరిచారు డిఆర్డిఏ జండర్ ఏబీఎన్ లలిత ఆడపిల్లల యొక్క విద్య గురించి తెలియపరిచారు పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ గురునాథ్ విద్య యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగినది విద్యార్థుల నుండి కూడా చరణ్, శ్రావణి లు బాల్య వివాహాల వలన పిల్లలు ఏ విధంగా నష్టపోతున్నారు అన్న అంశాలపై వేదిక మీద మాట్లాడటం జరిగినది చివరగా వెబ్ కాస్ట్ ద్వారా ప్రసారమైనటువంటి కార్యక్రమము యొక్క ఉపయోగములు సారాంశమునకు సంబంధించి పిల్లలతో ఫీడ్ బ్యాక్ ను తీసుకున్న తదుపరి షెడ్యూల్ నందు నిర్దేశించి నటువంటి సమయమునకు కార్యక్రమంలో మహిళా సంక్షేమ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధా వరలక్ష్మి గారు ముగించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది నాగలక్ష్మి పిఓఐసి, సోషల్ వర్కర్లు ఆనంద్, వనజాక్షి, కౌన్సిలర్ శివలత, సమత స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు గంగిరెడ్డి నాయుడు, మనోహర్,, బాబ్జాన్, మోనిక, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు రాము ఇతర సిబ్బంది మరియు పుట్టపర్తి మండలం మహిళా సంరక్షణ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ఉపయోగాలు -ఏఓ

**అగళి, నవంబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మధూడి, ఇనగలూరు తొనసనపల్లి, ముత్తేపల్లి, హల్లికెర, కరిదాసనపల్లి, దొక్కలపల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం లాభసాటి అని ఏఓ శేఖర్‌నాయక్ రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. రసాయన రహిత ఉత్పత్తులను పండించి మానవాళికిఅందజేయాలని తెలిపారు. జీవామృతాలను ఊబకాయనూనె, వేప కానుగ, వెల్లుల్లి కషాయాలు వీటన్నింటిని ప్రకృతి వ్యవసాయంలో వాడాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం లాభ సాటి అని తెలిపారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటను సేవిస్తే రైతులు ఆరోగ్య కరంగా ఉంటారని తెలిపారు. ఒకే భూమిలో ఏక కాలంలో ఉదాహరణకు ముల్లంగి, బీట్‌రూట్,క్యారెట్, పాలకూర, ముంతికూర, మొక్కజొన్న, కొత్తిమీర, టమోటా, వంగ, మిరప, గోరు చిక్కుడు వంటి పంటలు వేసి 15 రోజుల నుంచి అనునిత్యం పంట చేతికి రావడం వల్ల వచ్చిన పంటను అమ్మడం వల్ల అనునిత్యం రైతుల చేతిలో డబ్బులు ఉంటాయని తెలిపారు. ఆ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని అవగాహన కల్పించారు.

## బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం

**- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి**

**అగళి, నవంబర్ 27 ప్రభాతవార్త**



బాల్య వివాహాల గురించి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి అన్నారు. అగళి మండలం ఇనగలూరు పంచాయితీ పరిధిలో ఐసిడిఎస్, అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహజంచారు. బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని, చిన్న వయస్సులోనే వివాహాలు జరిపిస్తే బిడ్డల పుట్టుక ను ంచి ఇతరాత్ర విషయాలపై వారికి పెద్దగా అవగాహన ఉండదని, ప్రభుత్వం నిర్ణయించిన 18, 21 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే వివాహాలు జరిపించాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారికి, వివాహాలు జరిపించే వారికి ప్రభుత్వం కఠిన చర్యలు విధిస్తోందని, రెండు ఏళ్లపాటు శిక్ష విధజంచడంతోపాటు జరిమానాలు సైతం విధిస్తోందని, కావున బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దామని, అందరూ కలిసి కట్టుగా కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, నరేష్‌బాబు, నౌషద్, భవాని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త**



మృతి చెందిన రైతు కుళ్లాయప్ప

అప్పుల బాధ భరించలేక తన సొంత పొలంలోని, కరెంటు, టవర్‌కు ఉరి వేసుకొని, ఆత్మహత్య చేసుకున్న ఘటన న్యామద్దుల గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు, సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గ చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని, న్యామద్దల గ్రామంలో బుధవారం కుళ్లాయప్ప(48) అనే వ్యక్తి తన పొలంలోని విద్యుత్తు టవర్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడని, పొలంలో పంటలు సరిగ్గా పండక, అప్పులు ఎక్కువఅవడంతో కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంగా మారిందని, అప్పులు తీర్చలేనేమో అని అప్పులు బాధ తాలలేక పొలంలోకి వెళ్లి విద్యుత ఉత టవర్‌కు ఉరి వేసుకుని మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న సమీప పొలాల్లో ఉన్న రైతులు గుర్తించి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికి భార్య మణెమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ భూమిని సాగుదారులకే కేటాయించాలి

**- ఉరవకొండ గ్రూప్ టెంపుల్స్ కార్యాలయం ముందు కౌలు రైతుల ధర్నా - సాగుదారులకు కాదని కొత్తవారికి గుత్తకు ఇవ్వడంపై ఆగ్రహం**

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**



ఉరవకొండ గ్రూప్ టెంపుల్స్ కార్యాలయం ముందు కౌలు రైతుల ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం



కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్యకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రేణుమాకుల పల్లి గ్రామంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయానికి చెందిన సర్వే నంబర్ 103 లోని 9.67 ఎకరాల భూమిని గత 10 సంవత్సరాలుగా సాగు చేసుకొంటూ క్రమం తప్పకుండా గుత్త చెల్లిస్తున్న సాగుదారులకే కేటాయించాలని కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. పట్టణంలోని గవిమఠం ఆవరణంలోగల దేవాదాయశాఖ గ్రూప్ టెంపుల్స్ కార్యాలయం ముందు బుధవారం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకు లు కౌలురైతు సంఘంనాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి, పెద్ద ముష్టూరు వెంకటేష్, ప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ దేవాలయశాఖ అధికా రులు సాగుదారులకు కాకుండా ఈ ఏడాది కొత్తవారికి భూమిని గుత్తకు ఇచ్చి రసీదులు జారీ చేయడం దారుణమని మండిపడ్డారు. వెంటనే కొత్త వారికి భూమిని కేటాయిస్తూ జారీచేసిన ఉత్తర్వులను రద్దుచేసి 10 సంవత్సరాలుగా సాగు చేసుకొంటున్న వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికారులు స ్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ధర్నా అనంతరం గ్రూప్ టెంపుల్స్ ఈఓ అంగదాల క్రిష్ణయ్యకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. దీంతో ఆయన మాట్లాడుతూ ఈ విషయమై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి సోనియా శీనా, కౌలు రైతు సంఘం నాయకులు, అశ్వర్థ, మారుతి, నీలప్ప, ఎన్నప్ప, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

**రామగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త**



ప్రతిజ్ఞ చేస్తున్న బాలికలు

బాల్య వివాహాలు నిర్మూలిద్దామని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యే కార్యక్రమాన్ని రామగిరిలో నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ గంగాభవాని కెజిబివి పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు నిర్మూలిద్దామంటూ ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా మనందరం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యల గురించి తెలియజేశారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెనుకొండ పెడపల్లి ప్రధాన రహదారిలో నిడిమామిడి మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని బుధవారం ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శెట్టిపల్లి గ్రామానికి చెందిన కుల్లాయప్ప 28 ద్విచక్ర వాహనం, ఢీకొని తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రికి తరలిస్తున్న తరుణంలో మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు. కుల్లాయప్ప ద్విచక్ర వాహనం నిడిమామిడి గ్రామానికి చెందిన వెంకటాద్రి వాహనం ఒకదానికొకటి ఢీకొనడంతో కుల్లాయప్ప మృతి చందగావెంకటాద్రి స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిపారు. మృతి చెందిన కుల్లాయప్ప కియా అనుబంధ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హై స్కూల్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ పరిశీలన

**తాడిమర్రి, నవంబర్ 27 ప్రభాతవార్త**



సబ్ స్టేషన్ పనితీరును వివరిస్తున్న దృశ్యం

తాడిమర్రి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనర్స్ ప్రసాద్, రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్‌ను బుధవారం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.అరుణ తెలిపారు. స్థానిక సబ్ స్టేషన్‌కు విద్యార్థులను తీసుకెళ్లి వృత్తి విద్యాకోర్సుల్లో భాగంగా విద్యుత్ సరఫరా చేసే సబ్ స్టేషన్ పనితీరు ఏ విధంగా ఉంటుందో విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ లైన్‌మెన్ దాదావలి, విద్యార్థులకు పరికరాల పనితీరును అలాగే ఎమర్జెన్సీ సమయంలో ఫీడర్స్ వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. తద్వారా విద్యార్థులకు అవగాహన కలిగిందని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.జీవరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మామిడి సాగు రైతులకు అవగాహన

**ధర్మవరం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామంలో గల రైతు సేవా కేంద్రంలో మామిడి సాగు చేసిన రైతులకు అవగాహన సదస్సును జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్, డివిజన్ ఉద్యాన అధికారిని అమరేశ్వరి నిర్వహించారు. మామిడి చిగుళ్లు మొగ్గ రావడానికి 0.52:34(మూడు గ్రాములు), సూపర్ కాన్ఫిడర్ అర్థ మిలిటరీ, ఆగ్రోమిన్ మాల్ ్సరికోస్లిన్ ఒక గ్రామం, కాంటాక్ట్ భావిస్టిక్ షాపు మూడు గ్రాముల కలిపి స్ప్రే చేయడం ద్వారా చిగుళ్లు మొగ్గ రావడానికి అనుకూలమైన సమయం ఏర్పడుతుందని తెలిపారు. తదుపరి స్ప్రేచేశాక డిసెంబర్‌లో 8వ రోజు లేదా 10వ తేది వర్షం పడకపోతే తప్పక నీరు పెట్టాలని తెలిపారు. నీరు పెట్టేటప్పుడు సల ్ఫర్ లిక్విడ్‌ను నాలుగు లీటర్ల డ్రిప్ ద్వారా పంపాలని తెలిపారు. స్ప్రే చేసేటప్పటికీ పూత రాకపోతే డబుల్ ఒక ఎంఎల్‌తోపాటు విపుల్ 3 ఎంఎల్ లేదా ప్రానిఫ్క్స్ 10 లీటర్లు, సైటు జైమ్ 20 ఎంఎల్ కలిపి స్ప్రే చేయాలని తెలిపారు. అలాగే పురుగు గురుడు చెట్టు మ ఒదలులో ఉన్నట్లైతే కరాటే డిసిసెల్ అద్దా ఎమ్మెల్, స్ప్రే చేయాలని తెలిపారు. అనంతరం రైతులకు వచ్చిన అనుమానాలకు కూడా నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. పంటల ఎడల తగిన శ్రద్ధ తప్పనిసరి ఉండాలని, ఎప్పటికప్పుడు అధికారుల సలహా సూచనలతో పంట దిగుబడి వచ్చే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను పండుగ వాతావరణంలో నిర్వహించండి - కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, నవంబర్ 27 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించబోయే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మెగా టీచర్స్, పేరెంట్స్ మీటింగ్ ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత కమిటీ సభ్యులతో కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించవలసిందిగా జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. త్వరితగతిన విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు జారీ చేయాలని సూచించారు. రేపటి నుండి ఏడవ తేదీ వరకు రోజువారి ప్రణాళిక రూపొందించి ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణప్ప, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శివ రంగ ప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రామ్, డిప్యూటీ డీఈఓ రంగస్వామి, సీఎంఓ అబ్దుల్ మాలిక్, డిపిఓ సమిత, మున్సిపల్ కమిషనర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రత్న

**పుట్టపర్తి, నవంబర్ 27 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న బంగారు నగలను పరిశీలిస్తున్న ఎస్పీ రత్నం

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు సభ్యులతో కూడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జిల్లా పోలీసుల అరెస్ట్ చేశారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి రత్న వివరాలు వెల్లడించారు. అనంతపురానికి చెందిన షికారి కోటయ్య, షాలి, శీనా చెడు వ్యసనాలకు బానిసలై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. వీరిపై రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్ లలో 22 దొంగతనం కేసులు నమోదు అయ్యాయని ఎస్పీ తెలిపారు. ఈ ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. వీరి వద్ద నుంచి రూ. 6లక్షల 68 వేల విలువచేసే 84 గ్రాముల బంగారు ఆభరణాలు, 2 కేజీల 173 గ్రాముల వెండి ఆభరణాలు, లక్ష రూపాయల నగదు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకుందామని తెలిపారు. దొంగలను అరెస్ట్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ విజయ్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, ఎస్సై లింగన్న, సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు. విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాష్ట్రంలో అమలు పరచండి

**- ఆరోగ్యశాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన ఓసి సంక్షేమ సంఘం నాయకులు**

**ధర్మవరం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త**



మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రాష్ట్రంలో సక్రమంగా అమలు పరిచేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మవరం నియోజకవర్గం దాడితోట గ్రామానికి చెందిన ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జి.కరుణాకర్‌రెడ్డి విజయవాడలోని కార్యాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విన్నవించారు. ఈ సందర్భంగా గౌరవ పూర్వకంగా కలవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు కూడా త్వరితగతిన ఇచ్చే విధంగా రెవెన్యూ అధికారులను ఆదేశించారని కోరడం జరిగిందని తెలిపారు. తదుపరి నియోజకవర్గంలోని పలు అంశాలను మంత్రిదృష్టికి తీసుకొనివెళ్లడం జరిగిందని వారు తెలిపారు. స్పందించిన మంత్రి తప్పక మీకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకములు ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి**

**ధర్మవరం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో హౌసింగ్ ఏఈ, భార్గవి, సచివాలయ సిబ్బంది గ్రామస్తులతో కలిసి సమావేశాన్ని ఏర్పరిచారు. అనంతరం చిలక మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 1.5 లక్షలు రూపాయలు, రాష్ట్ర షేర్ కింద లక్ష రూపాయలు, అలాగే జాబ్ కార్డు ఉంటే అదనంగా 30వేల రూపాయలు మొత్తం వెరసి రూ.2,80,000, స్థలము ఉండి ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మిస్తుందని వారు తెలిపారు. పేదలకు ఇల్లు నిర్మించడమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి పని చేస్తుందని తెలిపారు. తదుపరి అర్హులైన లబ్దిదారులతో దరఖాస్తులను ప్రాసెసింగ్ మొదలు పెట్టాలని హౌసింగ్ ఏఈ, సచివాలయ సిబ్బందికి సూచించారు. అదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరైతే అర్హులన లబ్దిదారులు ఉన్నారో వారందరూ కూడా సచివాలయంకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# జాతీయ రహదారి పక్కన అక్రమ నిర్మాణాలను అడ్డుకోండి

**- తహశీల్దార్‌కు విన్నవించిన సీపీఎం పార్టీ నాయకులు**

ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త



రిసర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం పార్టీ నాయకులు

పట్టణ శివారు రాములమ్మ గుడి సమీపంలో (గ్రీన్ ల్యాండ్ రెస్టారెంట్ పక్కన) ప్రభుత్వ భూమిలో యధేచ్ఛగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సీపీఎం పార్టీ డివిజినల్ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు దాదాపు నెలరోజులుగా అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నా అటు రెవిన్యూ అధికారులుగాని ఇటు మేజర్ గ్రామ పంచాయతీ అధికారులుగాని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న భూమి రెవెన్యూశాఖకు చెందిందా లేక మేజర్ గ్రామ పంచాయతీకు ప్రజా ప్రయోజనాల కోసం వదలబడిన స్థలమా అన్నది తేల్చకుండా ఎన్ని పిర్యాదులు వస్తున్నా అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకొని, ఇప్పటికే జరిగిన నిర్మాణాలను తొలగించి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు తీసుకోని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశులు, నారాయణస్వామి, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులపై అవగాహన కార్యక్రమం

బ్రహ్మసముద్రం.నవంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపి డి ఓ నంద కిషోర్ ఆధ్వర్యంలో ఉపాదిహోమీపనులపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది. ఈసందర్భంగా ఎంపిడిఓ అధికారులకు ఆదేశాలుచేస్తూ క్షేత్రస్థాయిలో సక్రమంగా టెక్నికల్ అసిస్టెంట్ లు ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఫారం ఫోండ్స్.క్యాటిల్ షెడ్లు. షూక్ పిట్లు.తేదితరపను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడి ఓ. నంద కిషోర్. ఎ పి ఓ.పంద రీ ష్.టెక్నికల్ అసిస్టెంట్ లు మంజునాథ్.అవినాష్.ఈ సి.ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు. ఫోటో రై టఫ్.ఉపాది హామీ సీఇబ్బందికి అవగాహన సదస్సు

# తీట కల్లులో పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



పంట పొలాలను పరిశీలిస్తున్న దృశ్యం


బ్రహ్మసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని తీటకళ్ళు గ్రామం నందు నందు వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త (కోఆర్డినేటర్) Dr.P.chennrayudu ARS రేకుల కుంట ప్రధాన శాస్త్రవేత్త ి. మాధవి ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ ప్రధాన శాస్త్రవేత్త రామ సుబ్బయ్యలతో కలిసి (ఫీల్డ్ దయాగ్నసిస్) పంట పొలాల సందర్శన చేశారు .మండలం నందు ప్రస్తుత రబీ పంటల సాగులో ఉన్న మొక్క జొన్న ,ఖరీఫ్ కంది పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారుమొక్కజొన్న పంట ప్రస్తుతం 15 రోజులు నుండి 30 రోజులు పంట ఉన్నది. దీనికి పై పాటుగా విత్తిన 20 25 రోజులు మధ్య 50 కిలోల యూరియా 4550 రోజుల మధ్య 50 కిలోల యూరియా 60 65 రోజుల మధ్య 50 కిలోల యూరియా వాడవలెను. కత్తెర పురుగు నివారణకు లింగాకర్స్ బుట్టలు ఎకరానికి నాలుగు పెట్టవలెను. దీనివల్ల పురుగు యొక్క ఉధృతి తెలుసుకోవచ్చు. వేప నూనె 5 మిల్లీలీటర్ లీటర్ నీటి కలిపి పిచికారి చేయవలెను. పురుగు ఎక్కువగా ఉన్నప్పుడు ఇమా మెట్టిన్ బెంజేట్ 0.3 గ్రామ్స్ ( 6్న గ్రాములు ఎకరానికి) లేదా కోరాజిన్ 0.3 గ్రామ్స్ ( 60 గ్రాములు ఎకరానికి) లీటర్ నీటికి పిచికారి చేయవలెను.కంది పంట ప్రస్తుతము పూత మరియు మొగ్గ దశ నందు వున్నది. ఇందులో పురుగు నివారణ చర్యలు కొరకు కోరాజన్ 0.3 గ్రాములు ( ఎకరానికి 60 గ్రాములు) చొప్పున పిచికారి చేయాలి.కార్యక్రమం నందు సహయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్ ) కళ్యాణదుర్గం, వి శి ఎల్లప్ప, మండల వ్యవసాయ అధికారులు కళ్యాణదుర్గం మరియు బ్రాహ్మ సముద్రం జగదీష్, సరిత సిబ్బంది వెంకటేష్,భార్గవ్, ఆల్తాఫ్, గ్రామ రైతులు హనుమంత రాయుడు , నాగరాజు, తది తరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపండి

**- సీయం నారా చంద్రబాబునాయుడుకు విన్నవించిన బంజారా జాతీయ నేత**

ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గిరిజన సంప్రదాయ పాగా, కండువాతో సన్మానించిన బంజారా గిరిజన జాతీయ నేత ఎస్.సుబ్రమణ్యంనాయక్, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్‌నాయక్

రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను బంజారా సేవా సంఘం జాతీయ గౌరవాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్. కె. కేశవనాయక్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి సేవాగడ్‌లో 41 రోజులు నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు గావించిన గిరిజన సంప్రదాయ తలపాగా, కండువాతో సత్కరించి గిరిజనుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. రెక్కల కష్టంమీద బ్రతికే అడవి బిడ్డల జీవితాల్లో మార్పులు తెచ్చి వారు అన్నిరంగాల్లో రాణించడానికి చేయూతనందించాలన్నారు. చట్టసభల్లో ఎస్టీలకు సముచిత స్థానం కల్పించి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఆంధ్ర రాష్ట్రంలోని మైదాన ప్రాంతావాసులకు రాజకీయ ప్రాధాన్యతను ఏ పార్టీ కల్పించలేదన్నారు. చట్టసభలో ఎస్టీల సమస్యలను ప్రస్తావించడానికి రాజకీయ అవకాశం కల్పించాలని కోరారు. 15 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం సేవాగడ్ అభివృద్ధికి 50 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం హర్షనీయమని కొనియాడారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో 14, 15 తేదీల్లో జరిగే సేవాలాల్ మహరాజ్ జయంతోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిధిలోని హాతిరాంబావ మఠం ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీటీ సంస్థకు ప్రభుత్వం తరపున చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ తులసీదాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

# డిసెంబర్ 8న జాతీయ ఉపకార వేతన పరీక్ష ( ఎన్ఎంఎంఎస్) - డీఈవో జి. క్రిష్టప్ప

కొత్తచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త.

202425 విద్యా సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపకార వేతన పరీక్ష (NMMS) డిసెంబర్ 8వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించబడును జిల్లా విద్యాశాఖ అధికారి జీ క్రిష్టప్ప ఓ ప్రకటనలో తెలిపారు ఈ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు యొక్క హాల్ టికెట్లు ప్రభుత్వ వెబ్సైట్ www.bse.ap .gov.in నందు స్కూల్ లాగిన్ లో అందుబాటు ఉంచడ మైనది సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల యు డైస్ ( u.-dise ) కోడ్ ను ఉపయోగించి లాగిన్ అయి తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు హాల్ టికెట్లు విద్యార్థులకు అందజేయాలని డీఈవో తెలిపారు.

# ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ కు దుప్పట్లు ,కార్పెట్స్ పంపిణీ

**జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రావు**

**మొత్తం 443 మంది విద్యార్థులకు 350 బెడ్ షీట్లు 350 కార్పెట్స్ పంపిణీ**

కొత్తచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో మొత్తం 443 మంది విద్యార్థులకు కి 350 బెడ్ షీట్లు (దుప్పట్లు) ,350 కార్పెట్స్ (జింకాలా లు)ను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రావు తెలిపారు జిల్లాలో ఉన్న హాస్టల్స్ .గవర్నమెంట్ ఆశ్రమ హై స్కూల్ నల్లమా డ లో 221 మంది విద్యార్థులకు 128 బెడ్ షీట్లు 128 కార్పెట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల వై వి పల్లి లో మొత్తం 40 మంది విద్యార్థులకు గాను 40 బెడ్ షీట్లు , 40 కార్బెట్స్ ను, ప్రభుత్వ పోస్టు మే ట్రిక్ గర్ల్స్ కాలేజ్ హాస్టల్ హిందూపూర్ మొత్తం 36 మంది విద్యార్థులు గాని 36 బెడ్ షీట్లు 36 కార్పెట్స్ ను, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ కాలేజ్ హాస్టల్ కదిరి లో మొత్తం 69 మంది విద్యార్థులకు 69 బెడ్ షీట్లు (దుప్పట్లు) 69 కార్బెట్స్ పంపిణీ చేశారు అలాగే ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ కాలేజ్ హాస్టల్ కదిరి లో మొత్తం 77 మంది విద్యార్థులకు 77 బెడ్ షీట్లు ,77 కార్పెట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం లాభదాయకం

**- నింబగల్లులో పొలం పిలుస్తోందిలో రైతులకు అవగాహన**

ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త



డ్రోన్ సాయంతో పప్పుశెనగ పంటపై పురుగుల మందును పిచికారి చేస్తున్న దృశ్యం

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం రైతులకు ఎంతో లాభదాయకమని మండల వ్యవసాయాధికారి శుభకర్, ఉదా ్యనశాఖ అధికారి నెట్టికంటయ్య అన్నారు. మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోని గడిపూడి తిమ్మప్ప అనే రైతుకు చెందిన పప్పుశెనగ పంట పొలంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి వ్యవసాయంలో డ్రోన్లను ఎలా వినియోగించుకోవాలని అనే అంశంపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఏవో శుభకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మానస పుత్రిక అయిన డ్రోన్ టెక్నాలజీను వాడుకుంటే తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో తక్కువ సమయంలో పిచికారి చేసుకోవచ్చని, కూలీల కోసం ఇబ్బందులు తొలగిపోతాయని వివరించారు. పప్పుశెనగకు ప్రస్తుతం పచ్చపురుగు, లద్దెపురుగు ఆశించిందని సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. హెచ్‌వో నెట్టికంటయ్య మాట్లాడుతూ ఎండు మిరప అధిక విస్తీర్ణంలో సాగులో ఉందని పంట ప్రస్తుతం పూత దశలో ఉండగా నల్లనల్లి, ఎర్రనల్లి లాంటి పురుగుల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాష్, ఎంపీఈఓ హేమ, ఎంపీటీసీ ఈశ్వర్‌బాబు, స్థానిక రైతులు ఆదినారాయణ, వెంకటస్వామి, రఘునాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించండి

**- విలేఖరులతో భారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సిద్దార్థ**

ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దార్థ

ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు సిద్దార్థ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. అనేక సంక్షేమ వసతిగృహాలు శిధిలావస్థలో ఉన్నాయని వాటిని తలుపులు, కిటికీలు సరిగ్గాలేక రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతతో విద్యార్థులు అవస్థలు పడుతూ అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం వసతిగృహాల విద్యార్థులకు వెంటనే దుప్పట్లు, కార్పెట్లు, దోమ తెరలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు భవనానికి ఎమ్మెల్యే విరాళం

అమరాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహ భవన ఏర్పాటుకు ఎమ్మెల్యేచే విరాళం దృశ్యం

అమరాపురం తాహశీల్దార్ కార్యాలయం సమీపంలో వున్న అంబేద్కర్ స్మృతి వనంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చేస్తున్న భవన నిర్మాణానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తనవంతు 1,10,000 రూపాయలను ఇనుము, సిమెంట్‌ను అంబేద్కర్ యువత సంఘం నాయకులకు బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్, సీనియర్ నాయకులు నరసింహమూర్తి, విశ్వేశ్వర, వి.అగ్రహారం నవీన్, నాగోనపల్లి మంజునాథ్, చంద్రశేఖర్‌గౌడ్, మడకశిర ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చన్నప్ప, ధనుంజయ, బిజెపి నియోజకవర్గం కన్వీనర్ హనుమంతప్ప, ఎస్‌సి నాయకులు అశోక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తరుపున స్థానిక నాయకులు అందచేసిన ఇనుము, సిమెంట్ సామాగ్రిని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కమిటీ నాయకులు నారాయణప్ప, ప్రసాద్, ఆటో తిప్పన్న, కెంచప్ప, పిఆర్ నరసింహమూర్తి, తదితర నాయకులకు అందచేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువత సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ పహారా నడుమ మున్సిపల్‌కౌన్సిల్ మీట్

**-రూ.19.19 కోట్లతో బడ్జెట్ ఆమోదం**

గుత్తి, నవంబర్ 27 ప్రభాతవార్త



మున్సిపల్‌చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మున్సిపల్‌కౌన్సిల్ మీట్ బుధవారం పోలీసుల భారీ భద్రత నడుమ నిర్వహించారు. గత నెల జరిగిన సమావేశంలో ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో



సిఐ వెంకటేశ్వర్లు బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

ఈ దఫా సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ భద్రత నడుమ మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన కౌన్సిల్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా 19.19 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బడ్జెట్‌ను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం 15వ ఆర్థిక సంఘం ప్రణాళిక సంఘం, సాధారణ నిధులతో పలు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, నీటి పథకాల నిర్వహణ, తదితర అభివృద్ధి పనులకు సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా చేపట్టిన పారిశుద్ధ కార్యక్రమాల గురించి సమావేశం అభినందించింది. నీటి సరఫరాను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కోరింది. ఈ సమావేశంలో వైస్‌చైర్‌పర్సన్లు పద్మలతారెడ్డి, వరలక్ష్మియాదవ్, మేనేజర్ రాంబాబు, డిఇ హేమచంద్ర, రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాష, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం పట్టివేత

ధర్మవరం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త



పట్టుకున్న మద్యం చూపుతున్న పోలీసులు

ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని అక్రమ మద్యం అమ్ముతున్న అనుమానితుల కోసం ఎంక్వైయిరీ చేస్తున్న క్రమంలో భాగంగా బత్తలపల్లి మండల చెర్లోపల్లి క్రాస్ వద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన బాలకృష్ణ వద్ద నుంచి 20 ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనపరుచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ చంద్రమణి తెలియజేశారు.

# బాల్య వివాహాలపై అవగాహన

గుంతకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త



విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

మండలంలోని నరసాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు. బాల్యంలో వివాహాలు చేసుకుంటే కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

# జోనల్‌స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు

గుంతకల్లు, నవంబర్ 27 ప్రభాతవార్త



విద్యార్థులకు జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని రాజేంద్రప్రసాద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్‌స్థాయిలో జరిగిన ప్రతిభా పాటవ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ నెల 26న కడపలో జరిగిన జోనల్ స్థాయి వ్యాసరచన పోటీల్లో పవన్, క్విజ్ పోటీల్లో యశ్వంత్ మొదటి స్థానాలను కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా కడప విద్యాశాఖాధికారి మీనాక్షి, జోనల్ స్థాయి అధికారులు విద్యార్థులకు జ్ఞాపికలు అందచేసి అభినందనలు తెలిపారు. అలాగే బుధవారం పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థులను అభినందించారు.

# సెల్‌ఫోన్ ద్వారా రూ.29 వేలు అపహరణ

గుత్తి, నవంబర్ 27 ప్రభాతవార్త



పోలీసులు విచారణ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఓ యువకుడు చాకచక్యంగా 29 వేల రూపాయలను సెల్‌ఫోన్ నుండి ఫోన్‌పే ద్వారా అపహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలు ఇలా వున్నాయి. స్థానికంగా హోటల్ నిర్వహించుకునే చికెన్ మస్తాన్ వద్ద జంగాల కాలనీకి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను తాకట్టు పెట్టాడు. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు షాషావలితో నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి తన పరిచయంతో సెల్‌ఫోన్‌ను తీసుకున్నాడు. తదుపరి చంద్రశేఖర్ అకౌంట్‌లో వున్న 29 వేల రూపాయలను ఫోన్‌పే ద్వారా డ్రా చేసుకున్నాడు. తాకట్టు పెట్టిన సెల్‌ఫోన్ విడిపించుకునేందుకు బాధితుడు రాగా ఈ వ్యవహారం వెలుగు చూసింది. ఈసంఘటనపై పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



వార్డులో పర్యటిస్తున్న టిడిపి నాయకులు

గుంతకల్లు, నవంబర్ 27 పభాతవార్త

పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు బుధవారం 25వవార్డును ఆయన సందర్శించారు. కౌన్సిలర్ అరుణ, వార్డు ఇన్‌చార్జ్ నందీశ్వర్ ఆధ్వర్యంలో వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజి, విద్యుత్, సిసి రోడ్ల నిర్మాణం, తదితర సమస్యలను గుర్తించారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు బండారు ఆనంద్, న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, నాయకులు కళ్యాణ్‌బాబు, చిప్పగిరి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి -ఎంపిడిఒ



మాట్లాడుతున్న ఎంపిడిఒ రామారావు

అమరాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలో జాతీయ ఉపాధి హామి పథకం పనుల గుర్తింపు గ్రామసభలను హాలుకూరు, అమరాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఎంపిడిఒ రామారావు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాలుకూరులో సర్పంచు హనుమక్క, పరిపాలన అధికారి ఆరాధ్య, ఏపిఒ జగదీష్, ఇఒఆర్‌డి నాగముని, గ్రామ కార్యదర్శి గౌరమ్మ, టిఎ గంగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, తదితరులు పాల్గొన్నారు. అమరాపురంలో ఏపిఒతో పాటు గ్రామ కార్యదర్శి సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పనులు పూర్తి అయిన కూలీల ఇంటిలో చదువుతున్న యువతీ యువకులు వుంటే ఉన్నతి కార్యక్రమం ద్వారా దేస్ స్కాలర్‌షిప్ అందచేసి నైపుణ్యత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపుకు గ్రామసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రజలు ఉపాధి హామీ పనుల ద్వారా పొలాలకు గట్లు వేసుకోవడం ద్వారా నీటి నిల్వ చేయడానికి అవకాశం వుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దానిమ్మ, మామిడి పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చిన్న, సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్తులో వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి అవకాశం వుందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామసభలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# శ్రీసిద్ధేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.42 లక్షలు

అమరాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి శ్రీహేంజేరు సిద్ధేశ్వరస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ పాండురంగారెడ్డి, ఇఒ నరసింహారాజు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ ద్వారా 3,42,151 రూపాయల ఆదాయం సమకూరినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధేశ్వరస్వామి దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, మాజీ సర్పంచు కుమారస్వామి, ఎంపిసిటి ఓంకార్‌స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, గొంచికార్ తిమ్మన్న, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు జగన్నాథ్, నాగరాజు, శివప్రకాష్, సామియానా సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

# యువశేఖర్ జన్మదిన వేడుకల్లో జనసేన నాయకులు

గోరంట్ల, నవంబర్ 27 పభాతవార్త



జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్న జనసైనికులు

గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు యువ శేఖర్ జన్మదినం సందర్భంగా గోరంట్లలోని ఆయన నివాసంలో మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు సంతోష్ నేతృత్వంలో జనసేన నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు పొగతోట వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్, నియోజకవర్గం నాయకులు అనిల్‌కుమార్, మండల నాయకులు రాఘవేంద్ర, నరేష్, నాగేష్, శ్రీనివాసులు, తిరుపాల్, శ్రీరాములు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పకు ఎనలేని సేవలో ఎన్ఆర్ఐ ఫ్యామిలీ

**-గోరంట్ల గుడిలో అన్నదానానికి ఎన్ఆర్ఐ శేషాద్రిరెడ్డి రూ.లక్ష విరాళం**



అయ్యప్పలకు ఆర్థిక సాయం అందచేస్తున్న ఎన్ఆర్ఐ ఫ్యామిలీ

**గోరంట్ల, నవంబర్ 27 ప్రభాతవార్త** : గోరంట్ల మండలంలోని నార్సింపల్లి పంచాయతీ పరిధిలోని బూడిదగడ్డపల్లి గ్రామానికి చెందిన దివంగతనేత జయచంద్రారెడ్డి, ఓబులమ్మ దంపతుల కుమారుడు శేషాద్రిరెడ్డి ఉన్నది అమెరికాలోనైనా స్థానిక ప్రజలకు అన్నింటా ఆదుకుంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కార్తీకమాసం అయ్యప్పస్వామి పూజలను పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి తమవంతు బాధ్యతగా పట్టణంలోని దామర రోడ్డు వద్ద గల అయ్యప్పస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలకు 1,00,116 రూపాయలను బుధవారం ఎన్ఆర్ఐ శేషాద్రిరెడ్డి తల్లి ఓబుళమ్మ చేతుల మీదుగా అయ్యప్పలకు విరాళంగా అందచేసి తమ మానవత్వాన్ని వారికున్న భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రుషింద్ర, కమిటీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, బాలరంగయ్య, వెంకటరెడ్డి, స్థానిక సర్పంచు లక్ష్మీగంగాధర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

